

నేలకొండపల్లి : మొక్క నాటుతున్న ఎమ్మెల్య కందాళ

# హరితహారంతో పాలేరుకు పచ్చందాలు

ఖమ్మం రూరల్, జూన్ 19: హరితహారంతో పాలేరుకు పచ్చందాలు వచ్చాయని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని మద్దులపల్లిలో జరిగిన హరితోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 270 కోట్ల మొక్కలు నాటుకున్నామని తెలిపారు. డీఆర్‌డీవో విద్యాచందన, రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, సీఐ రాజిరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ వైస్ చైర్మన్ దర్గయ్య, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఏపీవో శ్రీదేవి, ఎంపీవో రాజారావు, ఏపీఎ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, మారెమ్మ టెంపుల్ చైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

నేలకొండపల్లి, జూన్ 19: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉన్నదని సర్పంచులు, హెచ్ఎంలకు ఎమ్మెల్యే కందాళ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మనఊరు మనబడి పనులపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. మందుగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హరితోత్సవాన్ని పురస్కరించుకొని మొక్క నాటారు. ఈ నెలాఖరుకు పనులను పూర్తి చేసేలా చూడాలని సర్పంచులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మండలంలో ఇప్పటి వరకు సుమారు రూ.1.70 కోట్లు పనులు జరిగినట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. పాఠశాల భవనాల నిర్మాణాల విషయంలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు .

### ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బంది పెట్టొద్దు

నేలకొండపల్లిలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా తహసీల్దార్ దారా ప్రసాద్‌తో మాట్లాడారు. ఎమ్మెల్యే మట్లాడుతూ కార్యాలయానికి వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారిని ఇబ్బంది పెట్టొద్దన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ చైర్మన్ ధనలక్ష్మి, ఎంపీపీ రమ్య, ఎంపీడీవో జమలారెడ్డి, నయాబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్అండ్‌బీ డీఈ చంద్రశేఖర్, జేఈ దేవేందర్, ఎంఈవో రాములు, ఎంపీవో శివ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

### పలువురికి ఎమ్మెల్యే పరామర్శ


నేలకొండపల్లి, జూన్ 19: మండలంలోని రాజేశ్వరపురం, చెన్నారం గ్రామాల్లో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సోమవారం పలువురిని పరామర్శించారు. రాజేశ్వరపురం ఎంపీటీసీ భర్త వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయన్ను ఎమ్మెల్యే పరామర్శించారు. చెన్నారంలో ఇటీవల మరణించిన చేకూరి పవన్ కుటుంబాన్ని పరామర్శించి రూ.పది వేలు అందించారు.

## జమలాపురం ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా రిజిస్ట్రార్

ఎర్రుపాలెం, జూన్19: జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ అశోక్‌కుమార్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు.



నేలకొండపల్లి : మొక్క నాటుతున్న అధికారులు



లచ్చగూడెంలో మొక్క నాటుతున్న కొండబాల



కూసుమంచి రూరల్: మొక్క నాటుతున్న ఎంపీపీ

# హరిత సంబురం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని మధిర, పాలేరు నియోజకవర్గాల్లో నిర్వహించారు. హరితహారం ఉత్సవం కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో జరిగిన హరితహారంలో ఆయన పాల్గొన్నారు. ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం గ్రామంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పాల్గొని మొక్కలు నాటారు. గ్రీన్ కవర్ పెంచడంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని జడ్పీ సీఈవో వింజం వెంకటప్పారావు అన్నారు. బోనకల్లు, చిరునోముల పంచాయతీలో జడ్పీ సీఈవో వెంకటఅప్పారావు మొక్కలు నాటారు.

–నెట్‌వర్క్



కూసుమంచి : మొక్క నాటుతున్న వీరస్వామి



తిరుమలాయపాలెం : మొక్క నాటుతున్న దృశ్యం



బోనకల్లు: మొక్క నాటుతున్న జడ్పీ సీఈవో



మధిర టౌన్ : హరితోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత



ఖమ్మం రూరల్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వనజీవి రామయ్య, అధికారులు

## బొగ్గు డంపింగ్ నిలిపివేయాలి

బోనకల్లు, జూన్19: మండల కేంద్రంలోని బోనకల్లు రైల్వేస్టేషన్‌కు వ్యాగన్ల ద్వారా వస్తున్న బొగ్గు డంపింగ్, ఎగుమతి చేయకుండా ఉండాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులతో పాటు, ప్రజలు ఆర్వోబీ వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కొమ్మినేని ఉపేందర్ మాట్లాడుతూ.. ఈ బొగ్గు సరఫరాను రైల్వే అధికారులు వెంటనే నిలుపుదల చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నేలకొండపల్లి, జూన్ 19: మండలంలోని మంగాపురం తండాకు చెందిన ఇద్దరు యువకులు నాచేపల్లి నుంచి తమ గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి బొడ్రాయి దిమ్మెకు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న హలావత్ బిక్షం, భూక్యా రవికి త్రీవ గాయాలు కాగా వారిని స్థానికులు అంబులెన్స్‌లో నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రి తరలించి అక్కడి నుంచి ఖమ్మం తరలించారు.

## గన్యాతండాలో బోర్‌వెల్ ప్రారంభం

కూసుమంచి రూరల్, జూన్ 19: మండలంలోని లింగారాంతండా పంచాయతీ శివారు గన్యాతండాలో మంచినీటి సమస్య ఏర్పడడంతో జెడ్పీటీసీ ఇంటూరి బేబీ శేఖర్ జెడ్పీ నిధులతో బోర్ మంజూరు చేశారు. సమస్య పరిష్కరించిన జెడ్పీటీసీ బేబీ, ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సింహస్వామి గుడికి దారి ఏర్పాటు

ముదిగొండ, జూన్ 19: మండల కేంద్రంలోని వృద్ధగిరి లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయానికి రాత్రికి రాత్రే దారి ఏర్పాటు చేశారు. నిర్మాణ పనులు చేపడుతున్న ఓ సంస్థ రెండు రోజుల క్రితం రాత్రికి రాత్రి గుడికి వెల్లే డొంక దారిని తవ్వి గుడికి వెల్లటానికి దారి లేకుండా చేశారు. ఈ ఘటనపై ''ఆలయ దారిని తవ్వారని ఫిర్యాదు'' పేరుతో ఆదివారం నమస్తే తెలంగాణలో వార్త ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై కలెక్టర్ స్పందించి అధికారులను, దేవాదయ శాఖ అధికారులను అందించారు. అధికారులు హుటాహుటిన ఆదివారం రాత్రి గుంతను పూడ్పించి యథావిదిగా ఆలయానికి వెల్లేవిధంగా దారి ఏర్పాటు చేయించారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించండి

### కలెక్టర్ వీపీ గౌతమ్‌కు ఎంపీపీ బెల్లం ఉమ వినతి

ఖమ్మం రూరల్, జూన్ 19: మండలంలోని ఏదులాపురంలో ఏళ్ల తరబడి నివసిస్తున్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని ఎంపీపీ బెల్లం ఉమ కలెక్టర్‌ను కోరారు. సోమవారం సాయంత్రం బీఆర్ఎ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఏదులాపురం గ్రామస్తులతో కలిసి ఆమె కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతి ప్రతం అందజేశారు. ఎమ్మెల్యే కందాళ ఆదేశాల మేరకు కలెక్టర్‌ను కలిసి వారి పరిస్థితిని వివరించామన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ బెల్లం ఉమ

## బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

తిరుమలాయపాలెం, జూన్ 19: మండలంలోని వెదుళ్లచెరువు క్రాస్ రోడ్డు నుంచి కాస్మిక్ వ్యాలీ ధ్యాన కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం పిండిప్రోలు సర్పంచ్ నామ ప్రసాద్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ మధు కృషితో రూ.2 కోట్లతో చేపడుతున్నట్లు చెప్పారు.



బీటీ నిర్మాణానికిభూమిపూజ చేస్తున్న సంతోష్

మధిరరూరల్, జూన్ 19: మండలంలోని మల్లారం గ్రామంలో ఎమ్మెల్యే నిధులు రూ.4లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డుకు సోమవారం ఉపసర్పంచ్ దుర్గాభవానీ శంకుస్థాపన చేశారు. సూరంశెట్టి కిశోర్, మందడపు రాణి, కరివేద వెంకటేశ్వరరావు, కరివేద రాంబాబు, కర్నాటి రామారావు, మందడపు రామారావు, షేక్ ఉద్దండుసాహేబ్, మదార్‌సాహేబ్, తదితరులు పాల్గొన్నారు.


### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని Eruka Ravi Babu **వయస్సు :45**సం||లు, S/o: Gaddaiah, **వృత్తి** : బిజినెస్, **నివాసం :** ఇ.నెం. 16-6-64/1/A/1, ఎల్.బి.నగర్, గోపాలపురం, ఖమ్మం నగరం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ లోని గోపాలపురం గ్రామ కంఠం, గోపాలపురం ఏరియాలో L.B. Nagar Colony -1 నందు గల RCC Roof Building ఖాళీ స్థల యుక్తముగా గల మున్సిపల్ ఇంటి నెం. 16-6-64/1/A/1 (Property tax Assessment No. 1106110622) గల మొత్తం విస్తీర్ణము : 144.00 చ||గ|| =120.40 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 1977/2023,** నిర్మాణ వైశాల్యం RCC Roof House : 320.00 చ||అ|| & AC Sheet Roof Toilet : 15.00 చ||అ|| గల స్థిరాస్తి నందు విద్యుత్ ఫిట్టింగ్స్ సమస్త ఫిక్చర్స్ యుక్తముగా గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : సిహెచ్. ప్రమీల గారి ఇల్లు, **పడమర** : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం:** భద్రమ్మ గారి ఇల్లు, **దక్షిణము** : ముళ్ళతీగ రెడ్డి గారి ఇల్లు.

**దండా సుధాకర్ రావు**

అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చిక్కుల సుజాత, వయస్సు :41**సం||లు, W/o: చిక్కుల వెంకటేశ్వర్లు( అనబడు) వెంకటేశ్, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగిని, **నివాసం :** ఇ.నెం. 6-1-7/10/A/4, చెరువు బజార్, ఖమ్మం నగరం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ని చెరువుబజార్- జమ్మిబండ నందుల AC Sheet Roof House, Municipal Corporation Assessment No. 1106024295 ప్రకారం H.No.6-1-7/10/A/4 గల దాని మొత్తం స్థల విస్తీర్ణము : 62.00 చ||గ|| =51.84 చ||మీ|| **డాక్యుమెంట్ నెం. 5702/2023,** అందు గల నిర్మాణ వైశాల్యం : AC Sheet Roof House 281.50 Sq.Fts & RCC Roof Toilets : 28.00 Sq.Fts సహా అందు గల విద్యుత్ సర్వీసు కనెక్షన్, ఫిట్టింగ్స్ మరియు శానిటరీ ఫిట్టింగ్స్ యుక్తముగా గలట్టి స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు** : షేక్ ఇక్బాల్ అహ్మద్ మరియు షేక్ ఫాతిమా గారల గృహము, **పడమర** : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం:** సజ్జాల ప్రసాద్ గారి గృహము, **దక్షిణము** : ఇతరుల ఖాళీ స్థలము.

**దండా సుధాకర్ రావు**

అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**CHANGE OF NAME**

★I, **LANJAPALLI KIRAN alias L. KIRAN alias KIRAN L,** S/o L VEERASWAMY, Occupation: Employed as Panchayat Secretary, Tekulapally (G.P.), O/o Panchayat Raj Department, Tekulapally, Yellandu, Bhadradri Kothagudem Dist, shall henceforth be known as **LANKAPALLI KIRAN**

**NT-309295**

★**I, L. VISHNU VARDHAN alias LANJAPALLI VISHNU VARDHAN,** S/o LANJAPALLI THIRUPATHAIAH, Occupation: Employed as Junior Plant Attendant, Yadadri Thermal Power Station, Veerlapalem Village, Damarcherla Mandal, Nalgonda District-508 208, shall henceforth be known as **LANKAPALLI VISHNU VARDHAN**

**NT-309295**

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.

**NT-307988-AII**

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.